
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫొంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)


కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే – ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.



హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.


©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం**:

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు**:

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము**:

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం . . . . . . . . . . . . . . . . . . . . 1
2. ఆరు దినముల సృష్టి క్రమము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం

ఈ పాఠ్య భాగములు అత్యంత ప్రధానమైనవి. ఎందుకంటే సృష్టికి సంబంధించిన సత్యాలు వీటిలో వివరించబడ్డాయి. పరిణామ సిద్ధాంతం గురించి ఎంతో స్వేచ్ఛగా స్కూల్ లో విద్యార్థులకు బోధిస్తున్న ఈ దినాలలో సత్యాన్ని వారికి సరిగా వివరించుటకు ఇది చక్కని అవకాశం. దేవుని సత్యాలు వారి హృదయాలలో నాటబడునట్లు ప్రార్థించవలసిన అవసరత ఎంతో ఉంది. ఆదికాండములో మొదటి 11 అధ్యాయముల నుండి ప్రస్తుత పాఠ్య భాగములు తీసుకొనబడినవి. మీకు చక్కగా అర్థం కావడానికి ముందుగా ఈ అధ్యాయాలు చదువుకుంటే మంచిది.

* దేవుడు ఎవరు? – ఆయన గొప్ప సృష్టికర్త. ఆయన శక్తిమంతుడు, జ్ఞానవంతుడు, ప్రేమామయుడు, దయ కలిగిన వాడు, సృష్టికి అవసరమైన వాటన్నింటిని సమకూర్చే వాడు (1–4 పాఠాలు).
* మానవుడు ఎలాంటివాడు? – మానవుడు అవిధేయత,చెడుతనము, అపనమ్మకముతో నిండి తనకు ఇష్టమైన త్రోవలో నడిచేవాడు, పరిశుద్ధుడైన దేవుని న్యాయవిధులు కంటె, సాతాను యొక్క చెడు ఆలోచనలు అనుసరించేవాడు (5–7,9–10 పాఠాలు).
* పాపక్షమాపణకై దేవుని మార్గము – ఆదాము హవ్వల ద్వారా లోకములో పాపము ప్రవేశించింది, కాని దేవుడు తన కృపను బట్టి రక్తము ద్వారా పాపుల రక్షణకై మార్గాన్ని ఏర్పరిచాడు. యుక్త కాలమున దేవుని గొర్రెపిల్లగా లోకరక్షకుని గా ప్రభువైన యేసు ఈ భూమి మీదకు వచ్చి సాతాను అధికారాన్ని నాశనం చేశాడు. (6–7 పాఠాలు).
* దేవుని మార్గమును తృణీకరిస్తున్న మానవుడు – దేవుని హెచ్చరికలను దయను, సహనాన్ని మానవులు తిరస్కరిస్తూనే ఉన్నారు. జలప్రళయము తరువాత కూడా కయీను, నోవహు దినములలో వలె వారికి ఇష్టమైన చెడు త్రోవలో మానవులు నడుచుట 12వ అధ్యాయములో స్పష్టంగా చూడవచ్చు. అందువలన వారికి శిక్ష తప్పలేదు.

బైబిల్ మొత్తం అర్థం చేసుకోవడానికి ఈ అధ్యాయాలు పునాది వంటివి. ఆదికాండమును కొన్నిసార్లు “ఆదికాండము సువార్త” అని అంటారు. మానవ పతనము తరువాత దేవుడు ఏర్పరచిన రక్షణ మార్గమును మనము ఈ అధ్యాయాలలో స్పష్టంగా చూడగలము (హెబ్రీ 9:22).

# అధ్యాయము 2:   ఆరు దినముల సృష్టి క్రమము

**ఆదికాండము 1:1-25, కీర్తన 104**

**ఉద్దేశము/లక్ష్యము**: దేవుడు సమస్త సృష్టిని ఆరు దినములలో పూర్తి చేశాడు అని చూపుట. ఇంత గొప్ప సృష్టిని చేసిన దేవుడు ఎంత జ్ఞానము, శక్తి గలవాడో వివరించుట.

**ముఖ్యాంశము**: మీరు ఏదైనా పెంపుడు జంతువులను కొత్తగా తెచ్చుకోవాలి అనుకుంటే ముందుగా దాని అవసరాలను గురించి తెలుసుకుంటారు. అది ఏమి తింటుంది ఎక్కడ ఉంటుంది ఏది ఇష్టపడుతుంది ఇలా అన్నీ ముందుగానే తెలుసుకుంటారు. దానిని తేవడానికి వెళ్ళే రోజు అన్ని సిద్ధంగా ఉన్నాయా లేదా అని మరోసారి చూస్తారు. ఇంట్లో చిన్నపిల్లలు పుట్టబోయే సమయంలో కూడా అలాగే జాగ్రత్తలు తీసుకుంటాము. మొదటి పురుషుని, స్త్రీని చేయుటకు ముందు వారు నివసించుటకు అన్ని విధాలుగా సౌకర్యంగా ఉండునట్లు దేవుడు సృష్టి యావత్తు చేశాడు. దేవుడు ఆరు రోజులలో వారికోసం అన్నింటిని సిద్ధపరిచాడు.

**మొదటి దినము 3 -5 వ**: సృష్టి మొదటి దినమునందు రాత్రి పగలు కలుగునట్లు దేవుడు వెలుగును కలుగజేశాడు అని గత వారం చూశాము. మనుష్యులు చూచుటకు పనిచేయుటకు వెలుగు అవసరమైనట్లు, నిద్రించుటకు రాత్రి కూడా అవసరమే. దేవుని నోటనుండి మాట వచ్చినవెంటనే వెలుగు కలిగింది.

**రెండవ దినము 7-8వ**: తరువాత దేవుడు ఆకాశమును చేశాడు. దేవుడు ఆకాశము క్రింద జలములను, ఆకాశం పైన జలములను వేరు పరచాడు. నీలి తెరను పరచినట్లుగా ఆకాశాన్ని అందంగా చేశాడు(కీర్తనలు 104:2). దేవుడు గాలిని కూడా చేశాడు. ఎందుకంటే పక్షులు పశువులు చేయకముందు వాటికి గాలి అవసరమని దేవునికి తెలుసు. దేవుడు ముందుగానే ఆ విధంగా ప్రాణులు అన్నిటిని సృష్టించాలని, అవి గాలి పీల్చుకుని బ్రతకాలని నిర్ణయించాడు.

**మూడవ దినము 9 - 13వ**: దేవుడు మూడవ దినమున ఆకాశము క్రింద ఉన్న జలములు ఒక చోటనే కూర్చబడి నేల ఆరిపోవునట్లు చేశాడు. దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టాడు. పర్వతములు, లోయలు, సముద్రములు, సరస్సులు అన్నీ ఆ దినమునందే చేయబడ్డాయి. దేవుడు భూమిపై గడ్డి, చెట్లు, ఫలించే చెట్లు,కూర మొక్కలు పెరుగునట్లు చేశాడు. కొన్నివేల రకముల మొక్కలను, పూలను ఎంతో అందంగా ఉండునట్లు ఆయన చేశాడు. మన తోటలో ఒకే రకపు పూల మొక్కలు ఉంటే ఎలా ఉంటుంది? బాగా ఉంటుంది కాని చాలా రకాల పూల మొక్కలు ఉంటే ఇంకా బాగుంటుంది. మానవుల కంటికి పువ్వులు ఎంతో అందమైనవిగా కనిపిస్తాయి. ఇంకా మానవులు తినడానికి ఎన్నోరకాలైన పండ్లు కూరగాయల మొక్కలను చెట్లను దేవుడు సృష్టించాడు.

**నాలుగవ దినము - 14-19వ** : నాలుగవ దినమున దేవుడు సూర్యుడిని, చంద్ర నక్షత్రాలను చేశాడు. అవి వెలుగు ఇవ్వడంతోపాటు కాలములను, సంవత్సరములను, దినములను తెలుసుకొనుటకు ఉపయోగపడునట్లు చేశాడు. ఎంతో అద్భుతంగా సూర్యుడిని చేశాడు. పగటి సమయంలో సూర్యుని వెలుగు, వేడి మనకు ఎంతో అవసరం కదా! సూర్యుడు దాదాపు 15 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికి మనుష్య లకు చెట్లకు అవసరమైన వేడిని వెలుతురుని అందించగలడు. ఒకే చోట మంట పెట్టినప్పుడు ఆ వేడి కొంత దూరం వరకే వస్తుంది. కాని సూర్యుని వేడి ప్రతి రోజు ప్రతి ఒక్కరూ అనుభవిస్తూ ఉన్నారు. రాత్రి సమయంలో బయటకు వెళ్తే ఆకాశంలో చంద్రుడు నక్షత్రాలు మనకు కనిపిస్తాయి. దేవుడు నక్షత్రాలను మనకు తక్కువగా ప్రకాశం ఇవ్వాలని దూరంగా పెట్టాడు. చంద్రుడిని రాత్రిపూట వెలుగు ఇవ్వడానికి భూమికి దగ్గరగా, సూర్యుని వెలుగుని ప్రతిబింబింప జేయు లాగున చేశాడు. అందువలన మనము రాత్రి నిద్ర పోగలుగుతున్నాము. ఇంత అందముగా సమస్తమును చేసిన దేవుడు ఎంత అద్భుతమైన వాడు!

**అయిదవ దినము 20-23వ**: తరువాత దేవుడు చేపలను పక్షులను ఒక్క మాటతోనే సృష్టించాడు. దేవుడు ఒకే రకమైన చేప పక్షిని సృష్టించలేదు. ఆయన వివిధ రకాలైన చేపలను పక్షులను సృష్టించాడు. చిన్న చేపనుండి పెద్ద తిమింగలం వరకు దేవుడు వాటిని చేశాడు. కొన్ని సముద్రాలలో మరికొన్ని నదులలో, మరికొన్ని కాలువలలో నివసించులాగున చేశాడు. చిన్న పిచ్చుకలతో పాటు పెద్ద గ్రద్దలను కూడా ఆయనే చేశాడు. అవి ఎగరడానికి వాటికి

రెక్కలు ఇచ్చాడు. మనము ఎంతో సంతోషించునట్లు అందమైన ప్రపంచాన్ని దేవుడు మనకొరకు సృష్టించాడు. దేవుడు తాను చేసినది చూసినప్పుడు అంతా చాలా మంచిదిగా కనిపించింది.


**ఆరవ దినము 24 - 25వ**: ఆరవ దినమున దేవుడు అనేక రకాలైన జంతువులను సృష్టించాడు. మీరు జూ పార్కు ఎప్పుడైనా వెళ్లారా ? అక్కడ మీరు చూసిన జంతువుల పేర్లు గుర్తున్నాయా ? ఏనుగులు సింహాలు కోతులు పులులు ఇలా ఎన్నో చూసి ఉంటారు కదా. అవి అన్ని వేరు వేరు శబ్దాలు చేస్తూ అరుస్తూ ఉంటాయి. అవి అన్ని ఉండటానికి స్థలాన్ని దేవుడే ఏర్పరిచాడు. వాటి ఆహారం కోసం గడ్డిని మొక్కలను చెట్లను దేవుడు మొలిపించాడు. మొదట జంతువులను చేసినప్పుడు అవి అన్నీ కలిసి ఉండేవి. దేవుడు పిల్లలను కని భూమిని నింపమని వాటికి ఆజ్ఞాపించాడు. మనుష్యుల కొరకు అంతా దేవుని చేత సిద్ధపరచ బడింది. ఇంత అందమైన ప్రపంచంలో నివసించటం మనుష్యులకు ఎంతో సంతోషం. మొదటి పురుషుని, స్త్రీని దేవుడు ఎలా సృష్టించాడో వచ్చే వారం తెలుసుకుందాం.

**సందేశము**: దేవుడు శూన్యములో నుండి ఇంత అద్భుతమైన ప్రపంచాన్ని ఆరు రోజులలో ఎలా చేసాడు అని మనం చూశాము. ఆయన మాట పలికిన వెంటనే అన్నీ సృజింపబడ్డాయి. మాటల ద్వారా మీరు ఏమైనా సృష్టించగలరా? ఆరు రోజులు దేవుడు చేసిన దానిని ఆయన చూసినప్పుడు అవి ఎంతో మంచివిగా కనిపించాయి. అందులో దేనిని కూడా మార్చవలసిన అవసరం రాలేదు. మనము ఏదైనా పని చేస్తున్నా బొమ్మ గీస్తున్నా ఏదో ఒక పొరపాటు చేసి మరల మారుస్తూ ఉంటాము. కాని దేవుడు ఎన్నడూ పొరపాటు చేయడు. మనుష్యులు సంతోషంగా జీవించడానికి అవసరమైన ప్రతి దానిని దేవుడు ఎంతో అద్భుతంగా చేశాడు.


**అన్వయింపు**: దేవుడు ఎంత జ్ఞానము, శక్తి గలవాడు! ఆయన సృష్టిని చూసినప్పుడు ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. మంచి సువాసనలతో అనేక రంగులతో ఉన్న పువ్వులు ఆయన సృష్టి లోని అందాన్ని చూపిస్తుంటాయి. చిన్న పిచ్చుకలు కూడా ఆయన చేత సృష్టింపబడినవే. దేవుడు అంతకంటె ఎక్కువగా మన పట్ల శ్రద్ధ కలిగి ఉన్నాడు. ఆయనను ప్రేమించి విశ్వసించినట్లయితే మన అవసరాలు అన్నీ ఆయన తీర్చగలడు. ఆయనకు మన పట్ల ఉన్న ప్రేమను బట్టి మనము ఎంత కృతజ్ఞత కలిగి ఉండాలి! మనము ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి అని బైబిల్ లో వ్రాయబడింది (కీర్తనలు 100:4). చాలామంది పిల్లలు ప్రతి దినము దేవునికి ఎంతో కృతజ్ఞతలు చెప్తూ ఉంటారు. మరి మీ విషయం ఏమిటి? ఈ సృష్టిని అందులోని అందాలను చూడటానికి దేవుడు కళ్ళు ఇచ్చినందుకు మనము అందరము దేవునికి కృతజ్ఞతలు తెలియజేయాలి.

**కంఠతవాక్యము**: సకలప్రాణులు యెహోవాను స్తుతించుదురు గాక యెహోవాను స్తుతించుడి (కీర్తనలు 150:6)


# ఆరు దినముల సృష్టి క్రమము





మొదటి రోజ





రెండవ రోజ





మూడవ రోజ




నాలుగవ రోజ




ఐదవ రోజ






ఆరవ రోజ

ఏడవ దినమున దేవుడు విశ్రమించెను


# ఆరు దినముల సృష్టి క్రమము

## జత చెయ్యండి






రెండవ రోజు




మూడవ రోజు



ఐదవ రోజు

మొదటి రోజు





ఏడవ రోజు

ఆరవ రోజు

నాలుగవ రోజు

On the 7th day, God rested

# పదాలను వెతకండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆ | చీ | క | రు | ణా | మ | యు | డు | ఏ | ఘ |
| య | క | ర | ఏ | సృ | ష్టి | క | ర్త | ప | త |
| శ | టి | ఘ | వె | ఆ | భ | భి | ఛ | ఆ | య |
| ఢ | య | జం | లు | భి | భ | ర | ర | ఢ | ఛ |
| భ | భ | తు | గు | భ | ప్రా | రం | భం | ఋ | ఛ |
| భి | త | వు | ప | ఏ | ప్ర | పం | చం | భ | భి |
| ర | ఘ | లు | ర్వ | ప | శ | ఆ | ఋ | ర | ఋ |
| య | భ | ఏ | తా | ఏ | ప | ర | య | ఏ | ఘ |
| ఘ | య | ఢ | లు | భి | ఘ | ర | ఛ | భ | ఏ |
| ఋ | శ | ఋ | ఏ | ఢ | ప | త | ఋ | ర | ఢ |

మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.

1. ప్రపంచం
2. జంతువులు
3. ప్రారంభం
4. వెలుగు
5. చీకటి
6. సృష్టికర్త
7. కరుణామయుడు
8. పర్వతాలు